క్లుప్తంగా

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

ఇచ్చోడ: జావెలిన్ త్రో రాష్ట్రస్థాయి పోటీలకు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే విద్యార్థి అజయ్ ఎంపికయ్యారు. జూలై 28న అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్- 20 పోటీల్లో పాల్గొని అజయ్ ప్రథమ స్థానం సాధించడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణ సిబ్బంది, విద్యార్థిని అభినందించారు.

కార్యవర్గం ఎన్నిక

బోథ్: బోథ్, సొనాల మండలాల రాజ్‌గోండ్ సేవా సమితి మండల కార్యవర్గాన్ని శుక్రవారం జిల్లా అధ్యక్షుడు పంద్రం శంకర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కనక అమత్ రావు, గౌరవ అధ్యక్షుడిగా తొడసం గోపాల్, ఉపాధ్యక్షుడిగా మండాడి మోహన్, గోడం రమేశ్, ప్రధాన కార్యదర్శిగా తొడసం నిలకాంత్ రావు, కార్యదర్శులుగా సెడ్మాకి సురేశ్, సంగెపు శంకర్, కోశాధికారిగా కొడప రమేశ్, ప్రచార కార్యదర్శిగా ఆత్రం దేవరావు, సాంస్కృతిక కార్యదర్శిగా మాడవి లక్ష్మణ్, సలహాదారులుగా మండడి రాము, ఉయిక భీంరావ్‌లను ఎన్నుకున్నారు.

5న జాబ్‌మేళా

ఇచ్చోడ: ఈనెల 5న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు టాస్క్ సమన్వయ కర్త ఇచ్చోడ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా పరిపాలన, జిల్లా ఎంప్లాయిమెంట్, టాస్క్‌ల ఆధ్వర్యంలో నిట్, ఆక్సిస్‌బ్యాంక్, పేటీఎం, ఐడీబీఐ బ్యాంక్, కోటక్‌బ్యాంక్, హెచ్‌డీఎఫ్ లైఫ్, మెడిప్లస్, ఇన్నోవ్, విజన్ ఇండియా, ఎంఆర్‌ఎఫ్, 25కు పైగా ప్రముఖ సంస్థలు జాబ్ మేళాకు వస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి, 18 సంవత్సరాలు నిండిన నిరుద్యోగ యువత అర్హులని తెలిపారు.

జాబ్‌మేళా సద్వినియోగం చేసుకోవాలి

తాంసి: ఎస్టీయూ భవన్‌లో ఈనెల 5న నిర్వహించే జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ ఎస్‌వో వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జిల్లా పంచాయతీ అధికారి రమేశ్‌తో కలిసి పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. అనంతరం జాబ్‌మేళా పోస్టర్, క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ఎంపీడీవో మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయాలి

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ పట్టణంలోని బుద్ధవిహార్‌లో పెండింగ్ పూర్తి చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శుక్రవారం కైలాస్‌నగర్‌లోని అశోక బుద్ధ విహార్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఆయన భూమిపూజ చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. తొలుత బౌద్ధ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ. 60 లక్షల నిధుల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. బౌద్ధ సమాజం పేదలకే కాకుండా మిగతా వారికి కూడా ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి

ఉట్నూర్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద గౌడ్ అన్నారు. శుక్రవారం ఉట్నూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థినులకు టై, బెల్టు అందచేశారు. ప్రతీ ఉపాధ్యాయుడు సామాజిక బాధ్యతగా వారి వారి పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మూగ శ్రీనివాస్, జాదవ్ అశోక్ కుమార్, బెజ్జంకి రవీంద్ర పాల్గొన్నారు.

కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వంపై వర్క్‌షాప్

ఆదిలాబాద్: తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 29 నుంచి 31 వరకు కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం అనే అంశాలపై వర్క్‌షాప్ నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ వాయిస్ స్టూడియో, వర్క్‌షాప్ నిర్వాహకుడు రమేశ్ కిషన్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాలీవుడ్ సినిమా రచయితలు, దర్శకులు అతిథులుగా హాజరవుతారని, ఆసక్తి కలిగిన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దీక్షకు తరలిరండి

ఆదిలాబాద్: బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈనెల 4 నుంచి 7వ తేదీ వరకు చేపడుతున్న దీక్షకు తరలిరావాలని యూపీఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ మారయ్య పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఆవరణలో శుక్రవారం దీక్షకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. రంగినేని శ్రీనివాస్, చిన్న, కార్తీక్, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా అంతర్గత రోడ్లు

- వర్షాలతో గుంతలమయం
- బురదలో నడవలేని దుస్థితి
- రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ప్రజలు


గుంతలుపడిన ఎంప్లాయిస్ కాలనీకి వెళ్లే రోడ్డు

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణ పరిధిలోని పలు కాలనీల్లో అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్ని గుంతలమయంగా మారాయి. వాటిల్లో వర్షపునీరు నిలిచి ఉండటంతో బురదమయంగా నడవలేని పరిస్థితి నెలకొంటున్నాయి. దీంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అస్తవ్యస్తంగా మారిన రోడ్లతో వాహనదారులు ప్రమాదాలకు సైతం గురవుతున్నారు. బల్దియా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ప్రజల అష్టకష్టాలు..

ఇటీవల ఎడతెరిపిలేకుండా వర్షాలు కురిశాయి. దీంతో ఆదిలాబాద్ పట్టణంలోని విద్యానగర్, రాంనగర్, చిల్కూరి లక్ష్మీనగర్, ఎంప్లాయిస్ కాలనీ, తిరుమలనగర్, టీచర్స్ కాలనీ, రణదీవేనగర్, హౌజింగ్ బోర్డు కాలనీల్లోని అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. మున్సిపాలిటీలో విలీనమైన గ్రామ పంచాయతీల పరిధిలోని కాలనీల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. పలుచోట్ల బీటీ లేచిపోయి కంకరపైకి తేలగా సీసీ రోడ్లు సైతం చెడిపోయి గుంతలుగా మారుతున్నాయి. వీటిల్లో వర్షపునీరు నిలిచి ప్రయాణం సాగించేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అలాగే టీచర్స్ కాలనీ నుంచి ఎంప్లాయిస్ కాలనీ, తిరుమలనగర్, అగ్రజా టౌన్‌షిప్‌కు వెళ్లే, దస్నాపూర్ నుంచి పిట్టలవాడకు వెళ్లే మట్టి రోడ్లు ఇటీవల వర్షాలకు పూర్తిగా బురదమయంగా మారాయి. దీంతో ఆయా రోడ్లపై రాకపోకలు సాగించేందుకు అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. బురదకారణంగా వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు.

దృష్టి సారించని బల్దియా..

అంతర్గత రోడ్ల మరమ్మతులపై బల్దియా అధికారులు దృష్టి సారించడం లేదు. ఇప్పటి వరకు ఆదిశగా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. ఫలితంగా ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. దీంతో పలు కాలనీవాసులు జిల్లా కలెక్టర్‌తో పాటు మున్సిపల్ అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్నారు. తమ సమస్యను పరిష్కరించేలా చూడాలని వేడుకుంటున్నాయి. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో రోడ్ల పరిస్థితి మారడం లేదు. ఫలితంగా ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. ఇప్పటికైనా రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతిపాదనలు సిద్ధం చేశాం

పట్టణంలోని అంతర్గత రోడ్లు చెడిపోయిన మాట వాస్తవమే. ఈ పరిస్థితిని గుర్తించాం. సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి చర్చించాం. దీంతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు రూ.50 లక్షలతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేమయాలని కమిషనర్ సూచించారు. ఆ దిశగా కసరత్తు ప్రారంభించాం. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం.

– పేరిరాజు, బల్దియా ఈఈ

ఘనంగా అన్నాభావుసాఠే జయంతి


విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు

ఉట్నూర్‌రూరల్: అన్నాభావు సాఠే జయంతిని మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. సమాజంలో సమానత్వం, న్యాయానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. మాజీ జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జైవంతరావు, భూమ్మన్న, కొల్లూరి లింగన్న, దూట రాజేశ్వర్, లింగంపల్లి చంద్రయ్య, అరికెల అశోక్, మురారీ, మోరే శుక్రాచారి పాల్గొన్నారు.

ఇచ్చోడ: అన్నాభావుసాఠే ఆశయాలను కొనసాగించాలని దళిత సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అన్నాభావుసాఠే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభివృద్ధికి ఎంతోగానో కృషి చేశారని గుర్తు చేశారు. నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గణేష్, జన్నారపు సాహెబ్‌రావు, సిరిసిల్ల భూమయ్య, అన్నెల లక్ష్మణ్, చిటి రవి, శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ముఖరా(కె)లో మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: లోక్ షాహీర్, సాహిత్య సామ్రాట్ అన్నాభావుసాఠే జయంతిని శుక్రవారం మండలంలోని బోస్రాలో గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సోన్‌టాకే గజానంద్, మాంగ్ సమాజ్ అధ్యక్షుడు పరుశురాం, బ్రహ్మనంద్ మహరాజ్, సూర్యకాంత్, ప్రభాస్, బాలాజీ, కృష్ణ, సంజీవ్, రమేశ్, రవి, నాందేవ్ పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి విద్యార్థులే పునాది


చెప్పులు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్: దేశాభివృద్ధికి విద్యార్థులే పునాది అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం బోథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలను సందర్శించారు. స్థానిక నాయకుడు ఎలుక రాజు విద్యార్థులకు కోసం తెప్పించిన పాదరక్షలను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విద్యార్థులకు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. పాఠశాలలో అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సంధ్యారాణి, సురేందర్ యాదవ్, అల్లకొండ ప్రశాంత్, ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అన్నాభావుసాఠే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్‌రూరల్: తన రచనలతో సమాజాభివృద్ధికి కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి అన్నాభావు సాఠే అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అన్నబావుసాఠే చౌక్‌లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆయన సేవలకు గుర్తింపుగా భారతరత్న అవార్డును ప్రకటించేలా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అన్నాభావుసాఠే సేవలు చిరస్మరణీయం

అన్నాభావు సాఠే సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం అన్నబావుసాఠే అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం నడుచుకుందన్నారు. సచిన్, జగన్, రమాకాంత్, అజయ్, ఆకాశ దీపక్ పాల్గొన్నారు.

జలపాతాన్ని అభివృద్ధి చేయాలి


డీడీకి వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ధార్‌లొద్ది జలపాతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని పిప్పల్‌దరి మండల సాధన కమిటీ అధ్యక్షుడు తెలంగ్ బాపురావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ రూరల్ మండల డిప్యూటీ తహసీల్దార్ సాయిమహేశ్, ఎంపీడీవో స్వప్నశీలలకు వినతిపత్రం అందజేశారు. జలపాతాన్ని తిలకించేందుకు జిల్లా నుంచే కాకుండా తెలంగాణ, మహారాష్ట్ర నుంచి వందలాది మంది పర్యాటకులు వస్తున్నారని, సరైన రోడ్డు సౌకర్యం, మౌలిక వసతులు లేక పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారన్నారు. హరితవనం ఏర్పాటు చేసి, పర్యాటకుల కోసం మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు స్పందించి జలపాతం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టంకే నాగోరావు, లక్ష్మణ్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్, బీజేపీలది ఒక్కటే ఆత్మ'


మాట్లాడుతున్న జోగు రామన్న

బేల: కాంగ్రెస్, బీజేపీలది ఆత్మ ఒకటేనని ఆదిలాబాద్ మాజీ ఎమ్మెల్యే జోగురామన్న ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలోని గణేష్‌గార్డెన్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ మండలస్థాయి సమావేశంలో మాట్లాడారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ బినామీ పేర్లతో రూ.320కోట్ల ఆస్తులు కబ్జా చేశారని కాంగ్రెస్ నాయకులు మీడియా ముందు ప్రస్తావించినప్పటికీ, సీఎం రేవంత్‌రెడ్డి, పాయల్ శంకర్ మనవాడేనని ప్రస్తావించడంతో కాంగ్రెస్ బీజేపీ ఒక్కటే ఆత్మ అనడానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆరు గ్యారంటీల్లో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బెల్లం రాసి చోద్యం చూస్తుందని ఎద్దేవా చేశారు. కనీసం బియ్యం ఇవ్వలేని స్థితిలో ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సిద్ధంగా ఉండాలని దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రావుత్ మనోహర్, ప్రమోద్‌రెడ్డి, సతీష్‌పవార్, తాక్రే గంభీర్, వైద్య కిషన్, గోడం సునీల్, తదితరులు పాల్గొన్నారు.

సాలేగూడలో తాగునీటికి తండ్లాట

- సరఫరా కాని మిషన్ భగీరథ నీరు


బోరుబావి వద్ద నీటిని పడుతున్న గ్రామస్తులు

ఇంద్రవెల్లి: మండలంలోని తెజాపూర్ పరిధిలోని సాలేగూడ గ్రామస్తులు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో, మంచి నీటి పథకాలు పని చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనులు పక్కన పెట్టి గ్రామానికి దూరంగా ఉన్న బోరు బావి నుంచి ఎడ్లబండ్లు, వాహనాల ద్వారా నీటిని తీసుకువస్తున్నామని వాపోతున్నారు. నీటి సమస్య పరిష్కరించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా.. ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

బిడ్డకు ముర్రుపాలు తాగించాలి


అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సాధన

సాత్నాల: అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలని డాక్టర్ సాధన అన్నారు. శుక్రవారం కన్నా మెడిగూడ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శిశువులకు తల్లిపాలు అమృతం లాంటివని, వ్యాధుల నుంచి రక్షించే యాంటీబాడీ లు కలిగి ఉంటాయన్నారు. ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రేష్మ, సూపర్‌వైజర్ అనిత, ఏఎన్‌ఎం జ్యోతి, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలతో కళాకృతులు



వినాయక్‌చౌక్‌లో ఏర్పాటు చేసిన డిజైన్

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ మున్సిపల్ పారిశుద్ధ్య అధికారులు వ్యర్థాలతో ఆకట్టుకునే డిజైన్లను రూపొందిస్తున్నారు. వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ప్లాస్టిక్ బాటిళ్లు, పడేసే టైర్లు, పైపులతో వివిధ రకాల ఆకృతులను తయారు చేసి ప్రధాన చౌక్‌ల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఇది వరకు కుమురం భీంచౌక్‌లో ఒకటి ఏర్పాటు చేయగా తాజాగా శుక్రవారం పట్టణంలోని గాంధీపార్కు, వినాయక్ చౌక్‌ల్లో మరో రెండు డిజైన్లను ప్రజలను ఆకర్షించేలా ఏర్పాటు చేశారు.

తాంసి ఐకేపీ ఏపీఎంగా భగువాండ్లు

తాంసి: మండల ఐకేపీ ఏపీఎంగా భగువాండ్లు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా రవీందర్‌ను భీంపూర్ మండలానికి బదిలీ చేశారు. బాధ్యతలు చేపట్టిన ఏపీఎంకు సీసీలు మహేందర్, రాజు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న డాక్టర్ సద్దాం

నేరడిగొండ: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సద్దాం అన్నారు. శుక్రవారం మండలంలోని గుత్పాలా గ్రామంలో గల మినీ గురుకులంలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్యపరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, ఏఎన్‌ఎం కల్పన, హాస్టల్ ఏఎన్‌ఎం వాణిశ్రీ,, ప్రధానోపాధ్యాయరాలు అనురాధ, గంగామణి పాల్గొన్నారు.

- గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు హెచ్ఈవో పవర్ రవీందర్ తెలిపారు. శుక్రవారం నేరడిగొండ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజిత, హెల్త్ అసిస్టెంట్ సాయన్న, శ్రీనివాస్ రెడ్డి, ఆశ కార్యకర్త కమల, చంద్రకళ పాల్గొన్నారు.

భీంపూర్: ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జిల్లా మలేరియా నివారణ అధికారి మిట్టపల్లి శ్రీధర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పర్యటించి ఇంటి చుట్టూ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. గ్రామంలో డెంగ్యూ నిర్ధారణ కావడంతో పరిసరాల పరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి నిఖిల్ రాజ్, ఎంపీడీవో గోపాలకృష్ణా రెడ్డి, ఎంపీవో సుమేశ్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

సమాజంలో గౌరవం కాపాడుకోవాలి


మాట్లాడుతున్న చంద్రకుమార్

ఆదిలాబాద్‌టౌన్: కాలంతో పాటు వస్తున్న మార్పులకు అనుగుణంగా సమాజంలో తమ గౌరవాన్ని కాపాడుకోవాలని హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వయోవృద్ధుల సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో సమావేశం నిర్వహించారు. కాలం ఎవరికోసం ఆగదని, మన భావోద్వేగాలు, స్థితిగతులతో సంబంధం లేకుండా ముందుకు సాగుతుందన్నారు. వయోవృద్ధుల సంక్షేమ సంఘం చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో వయోవృద్ధుల సమాఖ్య సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవిదాస్ దేశ్‌పాండే, రామ్ కులకర్ని, బండి దత్తాత్రి, శంకర్, చిల్కూరి లక్ష్మారెడ్డి, గట్టయ్య, సత్యనారాయణ, గంగాధర్ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం..

రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ చంద్రయ్యను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. న్యాయవాదులు తమ ఆలోచనలకు పదును పెట్టాలని సూచించారు. కేసులు త్వరితగతిన పరిష్కరించేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో జడ్జిలు శివరాంప్రసాద్, హుస్సేన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్రాల నగేశ్ పాల్గొన్నారు.

సన్మానం

ఇంద్రవెల్లి: ఇంద్రవెల్లి ఐకేపీ కార్యాలయంలో ఏపీఎంగా విధులు నిర్వహించి బదిలీపై ఉట్నూర్ ఏపీఎంగా వెళ్లిన ఏపీఎం రామరావ్‌ను శుక్రవారం ఇంద్రాయి మహిళా సమాఖ్య సంఘం సభ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సీఏలు బామ్మె శ్రీరాం, దేవ్‌సింగ్, యేర్మ మోతిరాం, దుర్పత, శోభాబాయి, దుర్వ కళబాయి పాల్గొన్నారు.

ఘనంగా కనక లక్కేరావ్ వర్ధంతి

ఇంద్రవెల్లి: ఆదిమ గిరిజన సలహా మండలి చైర్మన్ దివంగత కనక లక్కేరావ్ ద్వితీయ వర్ధంతిని శుక్రవారం మండలంలోని తుమ్మగూడలో ఘనంగా నిర్వహించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరై కనక లక్కేరావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మనవరాలు, మనువళ్ల చదువుల కోసం రూ. 50 వేలు ఆర్థిక సాయం అందించారు. అదే విధంగా రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయితో పాటు పీఏసీఎస్ చైర్మన్ మారుతి డొంగ్రె,ఆదివాసీ సంఘాల నాయకులు, రాయిసెంటర్ పటేల్‌లు శ్రద్ధాంజలి ఘటించారు.

బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నేరడిగొండ: బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని లీడ్ డిస్టిక్ ఆఫీసర్ రాములు అన్నారు. శుక్రవారం మండలంలోని యపాల్‌గూడ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ నిర్వహిస్తున్న జన

సంక్షిప్త వార్తలు

సురక్ష కార్యక్రమానికి ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ వంశీతో కలిసి హాజరయ్యారు. సంపాదించే డబ్బులను పొదుపుగా వాడుకొని ఇతర ఖర్చులను తగ్గించుకుంటే ఆర్థికంగా బలం చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి, సీఎఫ్‌ఎల్ కౌన్సిలర్ సంతోష్, అరవింద్, ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరామర్శ

నేరడిగొండ: బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని కుంటాల గ్రామ సర్పంచ్ అశోక్ తల్లి, చీటి ముత్తయ్య కుమారుడు ఇటీవలే మృతిచెందిన విషయాన్ని తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. చీటి ముత్తయ్య కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. బుగ్గారం గ్రామానికి చెందిన జాదవ్ భీంరావు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఆయన నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు.

వైద్య శిబిరం

బోథ్: సొనాల మండలంలోని పార్డి(బి) గ్రామంలోని గిరిజన ఆశ్రమ బాలుర వసతి గృహంలో మెడికల్ ఆఫీసర్ నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అలాగే సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించి వ్యక్తిగత పరిశుభ్రత, వాతావరణ శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏఎన్‌ఎం అనసూయ, హెల్త్ అసిస్టెంట్ ప్రేమ్‌సింగ్, లింగారెడ్డి, సంగీత పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య ఏపీఎంగా రతన్ సింగ్

బోథ్: బోథ్ మండల మహిళా సమాఖ్య నూతన ఏరియా ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపీఎం)గా చోహాన్ రతన్ సింగ్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. మండల సమాఖ్య ఓబీలు, సీసీలు, వీవోఏలు, కార్యాలయ సిబ్బంది రతన్ సింగ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఓబీలు శోభ, ప్రమీల, సీసీలు గంగాధర్, సంజీవ్, లక్ష్మయ్య, పోశమ్మ, గంగాధర్, వీవోఏలు శ్యామ్‌రావు, స్వామి, శ్రీనివాస్, మనోహర్, భీంరావు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

ఆదిలాబాద్‌టౌన్: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని రిమ్స్ చిల్డ్రన్స్ వైద్యుడు అనంత్‌రావు అన్నారు. శుక్రవారం రిమ్స్ ఆస్పత్రిలోని కంగారు మదర్స్‌కేర్ యూనిట్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. బిడ్డ పుట్టిన అరగంటలోపే ముర్రుపాలు తాగించాలని సూచించారు. తల్లిపాలతో బిడ్డ ఆరోగ్యంగా ఉంటా రని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నా రు. కార్యక్రమంలో చిల్డ్రన్ వైద్యులు కన్నయ్య, సిద్దార్థ, నివేదిత, ఇందుజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలి


వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ఇచ్చోడ: మండలంలోని బావోజీపేట్ ప్రాథమిక పాఠశాలకు అదనంగా మరో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని బావోజీపేట్ గ్రామస్తులకు శుక్రవారం ఎంఈవో బిక్కుకు వినతిపత్రం అందజేశారు. ప్రాథమిక పాఠశాలలో దాదాపుగా 40 మంది విద్యార్థులకు ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యనభ్యసిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒకే ఉపాధ్యాయుడు ఉండటంతో విద్యార్థులకు సరైన విద్య అందడం లేదన్నారు. కార్యక్రమంలో గుండాల రమేశ్, అన్నెల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.